www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళ్లర్పించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,జగిత్యాల ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్, పాలకుర్తి ఎంఎల్‌ఏ యశస్విని రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నేతలు జెట్టి కుసుమ కుమార్ రోహిన్ రెడ్డి.

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 81 | సోమవారం | 13, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## పాలమూరును కోనసీమగా

# మార్చడమే ఏకైక లక్ష్యం

- ఐదు సంవత్సరాల్లో పాలమూరు ఎత్తిపోతల పథకంను పూర్తి చేస్తాం
- 12 లక్షల ఎకరాలకు నీళ్లను పారించి రైతుల కాళ్లు కడుగుతాం
- పాలమూరును కోనసీమగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం
- బిజినేపల్లి మండలంలో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభించి, విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఈ కార్యక్రమాలకు హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి



**హైదరాబాద్,జనవరి12(వార్త వేదిక సూర్య):** పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఈ ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి, నరసాయిపల్లిపాలెం, ఇద్రకల్, సిరిపురం గ్రామాల్లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శాయిన్ పల్లి గ్రామంలో 7500 ఎకరాలకు సాగు నీరు అందించే మార్కండేయ ఎత్తిపోతల పథకంను ప్రారంభించారు. అనం తరం జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్న దన్నారు. రూ.38 వేల కోట్లతో మొదలు పెట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల అందరూ కూడా ప్రాజెక్టు నిర్మాణ పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఐదు సంవత్సరాల్లో పూర్తి చేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లుపారిస్తామన్నారు. పాలమూరు జిల్లాకు త్రాగు, సాగు నీరు అందించ డానికి, కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికి అయినా ప్రజా ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం, అసంపూర్తిగా మిగిలిపోయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకమును పూర్తి చేసి పాలమూరును కోనసీమగా మార్చడమే ఏకైక లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని వెల్లడించారు.

నార్లపూర్ భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా 123 జీవో ద్వారా పరిహారం ఇచ్చి గత ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 2013 సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో ముంపునకు గురవుతున్న గ్రామాలకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తామని, భూసేకరణకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను బట్టి నిధులను విడుదల చేస్తామన్నారు.

పాలమూరు జిల్లాలో యువత ఉపాధికి కావలసిన అన్ని సహాయ సహకారాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. సీఎల్పీ నేతగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చానని,. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.





## బీఆర్ఎస్ నేతల

# అరెస్ట్..

- ఎక్కడికక్కడ అడ్డుకున్న పోలీసులు
- భువనగిరి చుట్టూరా చెక్ పోస్టులు
- భువనగిరిలో ఉద్రిక్త పరిస్థితులు

**యాదాద్రిభువనగిరిబ్యూరో,(వార్తవేదిక సూర్య):** భువనగిరి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భువనగిరి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం పై దాడి చేయడంతో దానికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరి వినాయక చౌరస్తా వద్ద మహా ధర్నా చేపడ తామని బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని యాదగిరి గుట్టలో, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ను హైదరాబాదులో హౌస్ స్టేషన్ చేశారు. భువనగిరి పట్టణానికి వచ్చే దారులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. భువనగిరి పట్ట ణంలో భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. ఇదే క్రమంలో భువనగిరి జూనియర్ కళాశాల ఎదురుగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలతో మరి కొంతమంది పార్టీ కార్యకర్తలు వినాయక చౌరస్తా వైపు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని అరెస్టు చేస్తుండగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు నేరుగా వినాయక చౌరస్తా వద్దకు చేరుకోగా అక్కడే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం నెలకొంది. వినాయక చౌరస్తా వద్ద భారీగా మోహరించిన పోలీసులు అక్కడికి వచ్చే బీఆర్ఎస్ కార్యకర్తలను ఎప్పటికప్పుడు అరెస్టు చేసి జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీసీపీ రాజేష్ చంద్ర పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున సిబ్బందిని మోహరించారు.



# సాగర్ జీ

## తెలంగాణ సమాజానికి ఆదర్శం

- సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లనే పార్టీ ఫిరాయింపులు
- ఏదో ఒక పదవి కోసం పార్టీలు మారుతున్నారు
- యూనివర్సిటీల్లో విద్యార్థులు రాజకీయాల్లో ఉండటం అవసరం
- అమరావతితో పోటీ లేదు. ప్రపంచంతో మన పోటీ
- వన్ ట్రిలియన్ ఎకానమిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న కోరిక
- తాజ్‌కృష్ణలో ఉనిక పుస్తకావిష్కరణలో సీఎం ఏ. రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి12(వార్త వేదిక సూర్య):** నా 35 ఏళ్ల జీవితంలో నేను ఆదర్శంగా తీసుకున్న వారందరిని ఒకే వేదిక మీద కలిసే అవకాశం వచ్చింది. విద్యాసాగర్ రావును అభిమానిం చేవారంతా సాగర్ జీగా పిలుస్తారు.. మాకు వారు సాగర్ జీనే. రెండు రాష్ట్రాల్లో సమర్థవంతంగా గవర్నర్‌గా విధులు నిర్వహించి తెలంగాణ గౌరవాన్ని నిల బెట్టారు. ఐదు దశాబ్దాల పాటు రాజకీయ జీవితం గడిపిన విద్యాసాగర్ రావు ఒక్క ఆరోపణ ఎదుర్కొక పోవడం అభినందనీయం. తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడే రాజకీయ వేత్తగా ఉన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీరాజకీయాల్లో జార్జి రెడ్డి, విద్యాసాగర్ రావు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారు. ప్రస్తుతం యూనివర్సిటీలు ఉనికి కోల్పో యేలా ఉన్నాయి. యూనివర్సిటీల్లో విద్యార్థులు రాజకీ యాల్లో ఉండటం అవసరం. ముఖ్యమంత్రి కాగానే యూనివర్సిటీలకు పూర్వవైభవం తీసుకురావడం కోసం నిర్ణయాలు తీసుకున్నాను. తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నామంటే విద్యార్థులు రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిం చడం వల్లనే. రాజకీయాల్లో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లనే ఈనాడు పార్టీ ఫిరాయింపులు .ఏదో ఒక పదవి కోసం పార్టీలు మారుతున్నారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తే పార్టీ కి కట్టుబడి ఉంటారు. సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలను రాష్ట్రంలో పునరుద్ధించాల్సిన అవసరం ఉంది.

రాజకీయాల్లో రాణించాలని భావించేవారు ఉనిక పుస్తకాన్ని చదవాలి. మూడవ తరంలో చెప్పుకోదగిన నాయకులు లేకుండా పోయారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో పాటు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వేలు చూపిస్తే స్పీకర్ మైక్ ఇవ్వాలి. ప్రభుత్వం అంటే ప్రతిపక్షం, పాలక పక్షం. 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపించడం ప్రతిపక్షం పాత్ర.

కాల క్రమేణా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నాం. పాలక పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య సభలో ప్రతిష్టంభన వచ్చినప్పుడు కమ్యూనిస్టులు, బీజేపీ పార్టీలు సలహాలు, సూచనలు ఇచ్చేవి. ఇప్పుడు మా ప్రభుత్వం ప్రజాస్వామ్య స్ఫూర్తిని చూపిస్తోంది. 13 నెలల్లో ఇప్పటి వరకు అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యులను మా ప్రభుత్వం బహిష్కరించలేదు. ఉత్తర తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే గోదావరి జలాలు తీసుకురావాలని సాగర్ జీ పాదయాత్ర చేశారు. గోదావరి జలాల వినియోగం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత , చేవెళ్ల ప్రాజెక్టు ను తీసుకువచ్చారు. గోదావరి జలాల వినియోగంపై సాగర్ జీ సలహాలు, సూచనలు ఎంతో అవసరం. మహారాష్ట్రలో మునుగుతున్న భూములకు సంబంధించిన ఆ ముఖ్యమంత్రితో మాట్లాడమని గతంలో కోరారు. గోదావరి జలాల వినియోగంలో సాగర్ జీ అనుభవం చాలా అవసరం. తుమ్మడిహెట్టి దగ్గరభూసేకరణ కోసం సాగర్‌జీ సహకారం తీసుకుంటాం.

నాకు భేషజాలు లేవు.. తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తా. సహకారం తీసుకుంటా. తెలంగాణను వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ గా తయారు చేయడం కోసం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచి వస్తుంది. విశ్వనగరంగా హైదరాబాద్ మారాలంటే రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ కావాలని ప్రధాని మోదీని కోరారు.

తెలంగాణకు తీర ప్రాంతం లేదు కాబట్టి డ్రైపోర్టు ఇవ్వాలని అడిగాను.కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరితగతిన పూర్తి చేయడం కోసం ప్రధాని మోదీ సహకారం కోరాను. అమరావతి తో మనకు పోటీ లేదు. ప్రపంచంతో మనం పోటీ పడదాం. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడదాం. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడాలంటే మెట్రో రైల్ కు అనుమతులు తెచ్చుకోవాలి.

తమిళనాడు డీఎంకే ప్రభుత్వం ఉన్నప్పటికి, అక్కడ మెట్రో కి ప్రధాని మోదీ సహకరించారు.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రధాని మోదీ బెంగళూరుకి మెట్రో ఇచ్చారు. తెలంగాణ ప్రస్తుతం తొమ్మిదో స్థానానికి పడిపోయింది. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేత వినోద్ రావు లాంటి నాయకులు పార్టీలకు అతీతంగా తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. కలిసి కట్టుగా తెలంగాణ కోసం పని చేయాలి. తమిళనాడులో వారి భాష కోసం, జల్లికట్టు కోసం పార్టీలకు అతీతంగా నాయకులంతా కలిసి పోరాడారు. 39 మంది తమిళనాడు ఎంపీలు లోక్ సభలో తమిళంలో ప్రమాణ స్వీకారం చేశారు. రాబోయే కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో కు అనుమతి ఇస్తే బాగుంటుంది. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం 75 ఐటీఐల ను ఐటీసీలు మారుస్తున్నాం.. 2100 కోట్లతో టాటా సంస్థ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించడానికి ముందుకు వచ్చింది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**వలిగొండ,జనవరి 12(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో గ్రామంలోని ఆడపడుచులందరికీ సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎలిమినేటి జంగారెడ్డి చేతుల మీదుగా మొదటి బహుమతి శ్రావణి కి 2016 ద్వితీయ బహుమతి మనీషా కి 1016 అందజేయడం జరిగింది.ఎలిమినేటి జంగారెడ్డి లలిత, ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి, చేతుల మీదుగా మూడు నుంచి ఆరు బహుమతుల వరకు ఒక్కొక్క విజేతకు ఒక చీర ఒక టిఫిన్ బాక్స్ ను,శ్యామల జ్యోతి, పి అనిత,ఆర్ సుష్మ,ఎం నవ్యలకు,బహుమతులుగా అందజేయడం జరిగింది.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆడపడుచులు అందరికీ టిఫిన్ బాక్సులు బహుమతిగా అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి జనవరి 12 (వార్త వేదిక సూర్య):** భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన దేవరపల్లి మోహన్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు కలరు. బాల్యంలోని తోటి స్నేహితులు చదువు ఆటపాటల్లోనే కాదు జీవితంలో సైతం



మేము న్నామంటూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటారు బాల్యమిత్రులు. 1996-97 పోచంపల్లి జెడ్పీహెచ్ఎస్ ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రుడు మృతి చెందాడని వార్త తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాప తెలిపారు.బాల్యమిత్రులు అందరూ విరాళాలు సేకరించి రూ. 1,26,000 జమచేసి కుమార్తెల పేరున ఫిక్స్ డిపాజిట్ బాండ్ పత్రాలను మృతుని భార్య దేవరపల్లి రోజాకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు వీ. రవీంద్ర , ఏ.భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వనం. అరవింద్ కుమార్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మాచర్ల ధనంజయ, లింగారెడ్డి, మదు సూదన్ రెడ్డి, నర్సిరెడ్డి, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడు ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### పేద ప్రజల ఆరోగ్య సంరక్షకుడు సూర్య హాస్పిటల్స్ అధినేత డా.వెంకట్ రెడ్డి పాల్వాయి

**దేవరకొండ,జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** స్వామి వివేకనంద జయంతి పురస్కరించుకొని డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు రక్తదాన శిబిరం ఈవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు, ముఖ్యంగా యువత సమాజ సేవకై పాటుపడాలన్నారు. రక్తదాన శిబిరానికి యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఇతరులకు ఆరోగ్యాన్ని ఇవ్వడం అని చెప్పి యువకులు ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరిలో రక్తదానం చేయడానికి అవగాహన కల్పించే దానికై యువత ముందుండాలని స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి దాత అని భారత దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానందుడు అని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. గ్రామాలలో యువతలో చైతన్యం తీసుకువచ్చేలా పలు రకాల కార్యక్రమాలు చేస్తున్నటువంటి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిని ఈ సందర్భంగా గ్రామంలోని కొంతమంది యువకులతో కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్ యాదవ్, కమ్యూనిస్టు సీనియర్ నాయకులు పెద్దలు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, గణపురం శంకర్, బొల్లి గొర్ల కొండలు యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల కోటేశ్వర్ గుప్త, పిల్లి కృష్ణయ్య, బొల్లిగొర్ల కోటేష్ యాదవ్, ధర్మాపురం శ్రీను వాస్, బొడ్డుపల్లి మహేందర్, నారాయణదాసు శ్రీనివాస్, పేర్ల లక్ష్మయ్య, కుంటిగొర్ల కృష్ణ యాదవ్, గుండ బోయిన నగేష్,నాగార్జున చారి, పోతం గోవర్ధన్, రామచంద్రం, జాన్ రెడ్డి, చిట్టి మల్ల దుర్గయ్య. మరియు గ్రామ యువకులు, పెద్దలు తదితరులు కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది.



## కోమటిరెడ్డి జనసేన సమితి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కోమటి రెడ్డి జనసేన సమితి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు అండ్ భవనాల మరియు సినీ ఆటో బయోగ్రఫీ వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మేకల కృష్ణయ్య మాట్లాడుతూ..గత 15 సంవత్సరముల నుండి సేవా కార్యక్రమాలు పేద పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు మరియు పేదలకు అండదండగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, సదస్సులు నిర్వహిస్తూ ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా "నిర్వహిస్తూ 2025 నూతన క్యాలెండర్



ఆవిష్కరణ చేశారు. ముందు ముందు మంత్రి సహకారంతో పేద ప్రజలకు, పేద విద్యార్థులకు ఆర్థికంగా, విద్యాపరంగా సహాయ సహకారాలు, ఆరోగ్యపరంగా అన్ని విధాల సహకారాలు నా వంతు బాధ్యతగా చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి మరియు మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాలి నాగరాజు, కోమటిరెడ్డి సేవా సమితి అధ్యక్షులు మేకల కృష్ణయ్య మరియు రేఖల సైదులు, బత్తుల సైదులు,దాసరి శంకర్, బత్తుల యాదగిరి,టి అంజయ్య,రువ్వ యాదగిరి, మొదలగువారు పాల్గొని విజయవంతం చేసారు.

## రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ముందస్తు సమన్వయ సమావేశం

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాధిత్య భవనంలో ఉమ్మడి నల్గొండ జిల్లాల అధికారులతో రైతు




భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు & ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుపై ముందస్తు సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్ & బి సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగర్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండలో స్వామి వివేకానంద జయంతి

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** స్వామి వివేకానంద 1 62 వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో రాఘవేంద్ర కాలనీ హైదరాబాదు రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరబోయిన శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







## శబరిమలకు బయలుదేరిన శ్రీ అయ్యప్ప స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి స్వామి

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ అయ్యప్ప స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బి బొబ్బిళ్ళ మురళి స్వామి తన శిష్య రుణంతో 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శబరి మల జ్యోతి యాత్రకు ఆదివారం బయలుదేరారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సర్వే నరసింహ యానాల ప్రభాకర్ రెడ్డి అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా, తూర్పుంటి శంకర్ ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కె.వి కృష్ణారావు ప్రిన్సిపల్ ఉంచిని మంజుల దాచేపల్లి ప్రకాష్ గుప్తా దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గుర్రం వెంకటేశ్వర్లు చింతల సాయిలు అంతటి రాము గౌడ్ అనిల్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.





## స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ కోదండరాం, చెరుకు సుధాకర్ గౌడ్, కుటుంబ సభ్యులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 12(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమ కారుడు యువజన నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్‌తో కలిసి ఆదివారం రాత్రి ప్రిన్స్ చౌరస్తాలో వందలాదిమంది అభిమానుల మధ్య ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ రెడ్డి ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిస్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# ఘనంగా 162వ వివేకానంద జయంతి వేడుకలు

### యువతకు స్ఫూర్తి ప్రదాత.. వివేకానంద

### ప్రపంచ దేశాలకు భారత ఖ్యాతినీ విస్తరింపచేసిన మహాభావుడు వివేకానందుడు

**మొయినాబాద్ జనవరి 12 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు చిలుకూరులో 162 స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొనివివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించిన గ్రామస్తులు ఈ సందర్భంగా గ్రామ నాయకులు యువకులు మాట్లాడుతూ వివేకానందుడు భారతీయకు నిలువెత్తు నిదర్శనం అన్ని ,ప్రపంచ దేశాలకు భారత ఖ్యాతినీ విస్తరింపచేసిన మహాభావుడు అన్నారు. భారతీయ విలువలను,సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన కర్మయోగి అన్ని ,వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా మనం అందరం కూడా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా వివేకానంద స్ఫూర్తి యువతకు,విద్యార్థులకు ఆదర్శం అన్నారు.ఈ దేశం భవిత యువత మీదనే ఆధారపడి ఉందన్నారు. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశీ భావజాల శక్తులు పనిచేస్తున్నాయని, కులం పేరుతో,మతంపేరుతో, ప్రాంతాల పేరుతో విభజన రేఖలు గీయడానికి ప్రయత్నిస్తున్న శక్తులు కళాశాల క్యాంపస్ లను,యూనివర్సిటీలను వేదికగా చేసుకుంటున్నాయని వాటిని తరిమికొట్టే భాధ్యత ఈ దేశ పౌరులుగా మన మీద ఉందాలన్నారు. ఆర్థికంగా,శాస్త్ర సాంకేతిక రంగాల్లో, ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి వైపు మన దేశం దూసుకెళ్తున్న ఈ తరుణంలో యువత మంచి మానవనరులుగా తయారయ్యి దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలన్నారు. విశ్వ గురువుగా భారత్ ఆవిర్భవించాలన్న, ముందుగా యువత ఈ దేశం పట్ల ప్రేమ, ధర్మం, భక్తి కలిగి ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. మహనీయుల ఆశయాలను పునికి పుచ్చుకొని నిరంతరం దేశ సంరక్షణ కోసం మనందరం కూడా పనిచేయాలని భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిన తత్వవేత్త స్వామి వివేకానంద. దేశ సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తి చేయడంలో ఆయన నిరంతరం కృషి చేశారు. 1893లో చికాగోలో హిందుత్వాన్ని పరిచయం చేస్తూ చేసిన ప్రసంగంతో ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. యువతే దేశ అభివృద్ధికి పునాదులు అంటూ నిరంతరం ప్రోత్సహించేవారు. ఆయనకు గౌరవ సూచకంగా వివేకానంద జయంతి జనవరి 12ని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం ఈ కార్యక్రమంలో గ్రామస్తుల గ్రామ యువకులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి స్వామి వివేకానంద

**తొర్రూరు డివిజన్, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** ప్రపంచ మేధావి స్వామి వివేకానంద అని మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య చెప్పారు. పట్టణంలో స్వామి వివేకానంద యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద162 జయంతి వేడుకలు నిర్వహించారు.

సంఘం బాధ్యులు, అతిథులు వివేకానంద విగ్రహంకు పుష్పమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని, ధైర్యంగా ఉండాలని, ఉక్కు నరాలు ఇనుప కండరాలు అవసరం అని, దేశ భవిష్యత్ యువతదే అని వారే మన సంపద అని చెప్పారని, నేటికి అయన సూక్తులు, ఆలోచన స్ఫూర్తి అని చెప్పారు.

పట్టణంలో సుమారు 30ఏళ్ల కు పైగా వివేకానంద యువజన సంఘం సామజిక, ఆధ్యాత్మిక సేవలు చేస్తూ పరిసర ప్రాంతంలో ఎంతో ఆదర్శంగా నిలువడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్,కౌన్సిలర్ శంకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు,సంఘం మాజీ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, వజనేపల్లి అనిల్ కుమార్, ఇమ్మడి రాంబాబు, గట్టు కమలాకర్, తేరాల సోమన్న,కర్నె నాగరాజు, రుద్రదేవ్,బిజ్జాల అమరేం దర్, బుద్ధా శేఖర్,నాయకులు దీకొండ శ్రీనివాస్, రచ్చ



కుమార్, దారం కుమారస్వామి ఎం డి అమిర్,జై సింగ్, కుమార్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్, చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్,ధరావత్ తేజస్,సిహెచ్.శ్రీనివాస్, శివ గణేష్, నిమ్మల సంపత్, కక్కెర్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి:12:** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ డా.రాజేందర్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుమల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా, ముఖ్యమంత్రికి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారితో అనేక అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కీలకమైన అంశాలను ప్రస్తావించారు..

ఈ సందర్భంగా, శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

అంతేకాక, సంక్రాంతి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు..

పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాటా ్లడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకువచ్చాయని ప్రశంసించారు.

ముఖ్యమంత్రితో సమావేశం సందర్భంగా వారు పలు అభివృద్ధి సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి, వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి మద్దతు తీసుకున్నారు.



# ఘనంగా ప్రారంభమైన చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**మొయినాబాద్, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గంగ తిప్పతో ప్రారంభమైన సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం ,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్న వితరణ దాత,చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి, ప్రియ శిష్యుడు పవన్ కుమార్,



దేవాలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్, ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్, ఆలయ కమిటీ కార్యదర్శి గుణాల గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంధ్రా, మండల కురుమ సంఘం అధ్యక్షుడు దర్గా నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## చిలుకూరులో ఘనంగా సురపంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**మొయినాబాద్ జనవరి 12(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా, ఆదివారం బోనాలు, అగ్నిగుండాలు శాంతియుతంగా పూర్తయ్యాయి. శాంతియుతంగా పూర్తి భద్రత కల్పించిన మొయినాబాద్ పోలీస్ సీఐ పవన్ కుమార్ రెడ్డికి చిల్కూరు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకకు ఆలయ అధ్యక్షుడు సంగేరి మల్లేష్, ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**మొయినాబాద్ జనవరి 12 (వార్త వేదిక సూర్య):** మండల చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లికార్జున స్వామి కళ్యాణం,ఎల్లమ్మ కళ్యాణం, శివసత్తులతో



అగ్ని గుండాలు, బోనాలు సమర్పించుట. ఘనంగా నిర్వహించారు గ్రామ సమీపంలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గంగ తిప్పతో ప్రారంభమైన సురకంటి భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

## గ్యర్వి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య (జనవరి 12):** బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ కట్ట పర్శిగుట్టలోని గ్యర్వి షరీఫ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథిగా స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ నాన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య (జనవరి 12):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికీ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యు టి యఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మీరు అనుకున్న విజయాలను సాధించాలని పేర్కొన్నారు.



## నేడు వలిగొండలో శ్రీగోద దేవి రంగనాథ స్వామి కళ్యాణం

**వలిగొండ: జనవరి 12 (వార్త వేదిక సూర్య):** నేడు వలిగొండ పట్టణం లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు అవుతారని ఆలయ చైర్మన్ కుంభం విద్య సాగర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళ్యాణ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



# కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుకలు

**సికింద్రాబాద్,జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గం శనాయ్ గ్రౌండ్స్‌లోని సుబ్రహ్మణ్యస్వామి టెంపుల్ మాజీ చైర్మన్ సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు శ్రీగణేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరినీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి మరియు నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నందుకు నిర్వాహకులు సంతోష్ యాదవ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు యువకులు మహిళలు పాల్గొన్నారు





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

## వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేసిన జాయింట్ కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 12(వార్త వేదిక సూర్య):** జాతీయయువజనదినోత్సవం 2025 స్వామి వివేకానందగారి జన్మదినాన్ని పురస్కరించుకొని పుష్పమాల అలంకరణ కార్యక్రమం తేదీ.12.01.2025 రోజుఉదయం 10.00 గంటలకు Viveka nanda Statue, opp: TGSRTC Bus stand, Bhongir, బాలుర జూనియర్ కళాశాల నందు నిర్వహించబడింది. ఇట్టికార్యక్రమానికి ముఖ్య అతిదులుగా యాదాద్రి భువనగిరి జిల్లా శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కుంబం అనిల్ కుమార్ రెడ్డి గారు, భువనగిరి మున్సిపల్ ఛైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు గారు, భువనగిరి గ్రందలయ ఛైర్మన్ ఆవేస్ చిస్తి గారు, జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)వీర రెడ్డి గారు, జిల్లా యువజన మరియు క్రీడాల అదికారి కె.ధనంజనేయులుగారు, జిల్లాయువజన సంఘం నాయకుడు కరుణ్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు, కార్యాలయ సిభంది జానకిరాములు, మురళి,జయ, రాజశేకర్, కైసర్, రేణుక, శ్రీను మొదలగు ఈ కార్యక్రమానికి హాజరైన్నారు.

భువనగిరి శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కుంబం అనిల్ కుమార్ రెడ్డి గారు, మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశం లో రామకృష్ణమఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది. వివేకానందుడు చిన్నప్పటి నుంచే రోజూ ధ్యానం చేసేవాడు బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడు. యువకులు ఆనందరు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవలని కోరిన్నారు.

భువనగిరి మున్సిపల్ ఛైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు గారు



మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆటలలోనూ, చదువులో ముందుండేవాడు. ఏకసంథాగ్రాహి. పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు. అతని జ్ఞాపకశక్తి అమోఘమైనది. యువతకు స్వామి వివేకనంద ఏన్నో ప్రభోదలు లిలిమందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు.. లిలిప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు. లిలికెరటం నాకు ఆదర్శం.. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. వంటి ప్రబోధాలు యువత అలవర్చు కోవాలని కొరిన్నారు. భువనగిరి గ్రంధాలయ ఛైర్మన్ అవేస్ చిస్తీ గారుమాట్లాడుతూ స్వామి వివేకానంద ఏకసంథాగ్రాహి. పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు. యువకులు ఆనందరు స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకోవలని కోరిన్నారు.

జిల్లా అడిషనల్ కల్లెక్టర్ (రెవెన్యూ)వీర రెడ్డి గారు మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప తాత్వికుడు. అతని ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్త్వ శాస్త్రములో నే కాకుండా, సామాజికంగా అందరు తనవారనుకుంటేనే నిజమైన స్వేచ్ఛ లభిస్తుందనే వేదాంత తత్వానికి చెందిన వ్యక్తి వివేకానందుడు.యువత ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు. అనే నినాదం తో ముందుకు సాగాలని కోరినారు.

జిల్లా యువజన క్రీడాల అదికారి కె.ధనంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద కలకత్తా, బెంగాలు ప్రెసిడెన్సీ, బ్రిటీషు పరిపాలనలోని భారతదేశం (ఇప్పుడు కోల్కతా, పశ్చిమ బెంగాల్, భారత దేశం) లో ఒక ఉన్నత కుటుంబంలో జన్మించాడు. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు. వంటి ప్రభోదాలు యువత అల వర్చు కోవాలని ఆలోచనలు , ఆశయాలు యువత ముందుకు తీసుకోపోవాలని కొరిన్నారు. అదేవి ధంగా జిల్లాయువజన సంఘం నాయకుడు కరుణ్ గారు మాట్లాడుతూ స్వయం కృషి.. పట్టుదల.. దృడ సంకల్పం' ఈ మూడూ ఎంచుకున్న రంగంలో మనల్ని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయి.యువత తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తోంది. చేసే పని ఏదైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు శ్రమిస్తోంది. అని తెలియజేసారు.




# స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

## సంస్థాన్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(వార్త వేదిక సూర్య):** స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానం దుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శ్రీ దోనూరు వీరా రెడ్డి , వాయిల పెల్లి మాజీ సర్పంచ్, బచ్చనగోని దేవేందర్ యాదవ్, సర్వేల్ మాజీ సర్పంచ్, భాస్కర్ నరసింహ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మందు గుల్ల బాలకృష్ణ , మాజీ సర్పంచ్, కొండ్రెడ్డి నరసింహ గారు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి ,టిఆర్ఎస్ జిల్లా నాయకులు, పాశం కృష్ణ యాదవ్ , తెలంగాణ బిక్షం, పేర రమేష్, సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య ,స్ఫూర్తి కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్, వివేకనంద యువ కేంద్ర, సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ



ఉపాధ్యక్షులు, సురపల్లి వెంకటేశం, గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు, రాసల్ల యాదయ్య సాగర్, వంగరి రఘు, బాకారం నాగరాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు, ఉష్కాగుల గిరి గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు, జక్కర్తి బిక్షపతి, కుడాల మహేందర్ రెడ్డి, కట్కూరి వెంకటేష్ గౌడ్, చిలువేరు వెంకటేశం, వీరమల్ల ఆంజనేయులు గౌడ్. గూడూరు మంజునాథ్ రెడ్డి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ధనవత్ శంకర్ నాయక్

**తుర్కపల్లి జనవరి 12 వార్త వేదిక సూర్య:** తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ధర్మారం గ్రామానికి చెందిన ధనవత్ శంకర్ నాయక్ రాష్ట్ర అర్ బి శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు.

నా నియామకానికి సహకరించినా మదర్ డైరీ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అయినాలా చైతన్య మహేందేర్ రెడ్డి ,డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ ,ఎలాగల రాజయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాద భాస్కర్ రెడ్డి నూతన మండల అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ధన్యవాదాలు తెలిపి తదానంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పతాకాలను ప్రజలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని,పార్టీ బలోపేతం చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్,జిల్లా ఓబీసీ కో ఆర్డినేటర్ దేవుప్పల్ల ఐలయ్య ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డోంకేనా వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్





యాదవ్,ధనావత్ మోహన్ బాబు నాయక్,మాజీ సర్పంచ్ బానోత్ బాబు నాయక్,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఎడ్ల శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజారామ్ నాయక్,సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు ఎలాగల వెంకటేష్,అయినాలా మహేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్,ఎస్సి సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు,మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్ బేగ్,మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్,నాయకులుగుగులోత్ దూప్ సింగ్ నాయక్,సురేందర్ నాయక్, జిట్ట కిషన్, చాద కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఆత్మకూర్ (ఏం) జనవరి 12 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి రోజు జాతీయ యువజన దినోత్సవం గా జరుపు కోవడం యువతకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాస లక్ష్మారెడ్డి జన్నాయికోడే నగేష్ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళి కృష్ణ యువజన మండలి సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ ఆరే వెంకటేశ్వర్లు ఎలగందుల మహేష్ చిత్తర్ల అనిల్ బత్తిని ప్రదీప్ యాస మహేందర్ రెడ్డి లోడి క్రాంతి జక్క కొండల్ రెడ్డి కందారపు శ్రీశైలం మజ్జిగ నరేష్ యాస సుభాష్ రెడ్డి మాధ నరేష్ బండారు సాయి రంగ ప్రశాంత్ పాశం మణికంఠ కందడి మధు దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతి పండుగకు వెళ్లేవారు తన వస్తువులను తన వెంటే తీసుకెళ్లాలి:ఎస్సై జగన్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 12(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామీణ ప్రాంత ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊర్లోకి వెళ్లేవారు లేదా ఇతర ప్రాంతాలలోకి మరియు సొంత ఊరిలోకి వెళ్లేవారు మీ దగ్గర ఉన్నటువంటి డబ్బు గాని బంగారం గాని వెండి ఇతర వస్తువులను మీ వెంటనే తీసుకువెళ్లాలి చుట్టుపక్కల వారికి చెప్పి ఇంటికి తలవేయాలని సూచించారు. స్థానిక ఎస్సై జగన్ ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఎవరూ లేని ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాలు పడతారు దీని దృష్టిలో ఉంచుకొని ఇంటి లోపల బల్బు వేసి ఉంచాలి.

అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలో కానీ మీ ఊరిలో ఇతర ప్రాంతాలలో గాని కనిపించినట్లయితే వెంటనే స్థానిక స్టేషన్లకు సమాచారం అందివ్వాలని తెలిపారు వెంటనే స్థానిక సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని సమస్య పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తాం.. ఈ పండుగ సందర్భంగా యువకులు రోడ్ల వెంట మద్యం సేవించరాదు సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్ట ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది పండుగ వాతావరణం లో ఘర్షణలు వాదులాటలు అమ్మాయిలను వేధించడం ఇతర ఇతర సమస్యలను ఏర్పాటు చేసుకోకూడదు అన్ని గ్రామాలలో పోలీసులువిధులు నిర్వహిస్తారు ఇది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ప్రజలకు గాని పోలీసు వారి గాని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి







# చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రవణ్ కుమార్

**సంస్థాన్ నారాయణపురం,(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం ప్రారంభించిందని తెలిపారు. 2024- 25 సంవత్సరంలో 168 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. చేనేత కార్మికునికి సంవత్స రానికి 18 వేల రూపాయలు అనుబంధ కార్మికులకి 6000 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని, చేనేతల కష్టాలు తెలుసుకొని అభయ హస్తం పథకం జీవోను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాలకు సంబంధించి జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి,చేనేత జౌళి శాఖ సెక్రెటరీ శైలజ రామయ్యర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థిక సాయం

**భూధాన్ పోచంపల్లి,జనవరి 12(వార్త వేదిక సూర్య):** పురపాలక పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఇ ట్ట మోని బాలరాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు న తాటి చెట్టుపై నుండి పడి రెండు కాళ్లు నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తడక రమేష్ ఆయనను పరామర్శించి ఫౌండేషన్ తరపున 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ యువసేన అధ్యక్షులు వనందాస్



ప్రవీణ్, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, సన్న నరసింహ,కొండమడుగు ఎల్ల స్వామి, ఇ ట్ట మోని నరేందర్, ఇ ట్ట మోని మహేష్ ,సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి ,బండారు శేఖర్ రెడ్డి, ఇ ట్టమ్మని నరసింహ, సిద్ధగోని మహేష్, గోదాసు శ్రీశైలం, శ్రీరాం పాండు, గోలనకొండ శ్రీశైలం, బండారు వినోద్ రెడ్డి ,ఎల్లయ్య, దయాకర్ ,ఇ ట్టమని మహేష్ రామచంద్రన్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 12(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద యువజన సంఘం, అభినవ యూత్ అసోసియేషన్, ఆధ్వర్యంలో వేర్వేరుగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా కేకు కట్ చేసి



స్వీట్ పంపిణీ చేశారు. వివేకానందుని జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం కావాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చే రాల నరసింహ , గౌరవ అధ్యక్షుడు గునిగంటి మల్లేశం గౌడ్, అభినవ యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్, తెలంగాణ పద్మ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, భవద్గీత ప్రచారకులు విడం వెంకటేశం, ప్రతినిధులు జోగు రవీందర్, చక్రాల నరసింహ, బడుగు మహేష్, భోగ రఘు, అంకం యాదగిరి, గోశిక కార్తీక్, బ్రహ్మచారి, జానకిరాములు, శ్రీశైలం, సత్యం, చంద్రం, ప్రభాకర్,వీరేశం, వేముల నరేష్ బాలరాజు ప్రసాద్ పంతులు, లింగస్వామి, బాలకృష్ణ, శ్రీధర్, పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు : కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 12(వార్త వేదిక సూర్య):** భోగి, మకర సంక్రాంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. భోగభాగ్యాలతో సిరి సంప దలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా ఆయన జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంక్రాంతి ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి పట్టణ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య పాల్గొన్నారు. సంక్రాంతి పండుగను ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేసి మాట్లాడుతూ రైతులు ఆరు కాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి తీసుకొచ్చి సంక్రాంతి పండుగ రోజు ఇంటికి కానుకలుకు వచ్చినట్లుగా భావిస్తూ మహిళలు రంగురంగులతో రంగవల్లికల వేసిన ముగ్గులలో గొబ్బెమ్మలు పెట్టి రైతు పండించిన ధాన్యాన్ని ముగ్గులలో పెట్టి భగవంతుని ప్రార్థిస్తుంటారు మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలిసేటట్లుగా ఈముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లు విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటింటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం పది లక్షల వరకు పెంచి పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం





చేసుకొనే విధంగా వెసులుబాటు కల్పించడం, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం అలాగే 22 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడం అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. మరియు ఈ నెల 26వ తేదీన 12 వేల రూపాయలు రైతు భరోసా అందిస్తామని రేషన్ కార్డులు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు అందించడం మరిన్ని ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తా అని చెప్పి నిరంతరం ప్రజల మధ్యలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి 23వ వార్డు ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది, ముగ్గుల పోటీలలో 86 మంది పాల్గొనగా మొదటి బహుమతి జాలిగం జాలిగం సౌమ్య రెండవ బహుమతి సిరిపంగ జైత్ర మూడవ బహుమతి బర్రె భవ్యశ్రీ మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు రిటైర్డ్ ఎంఈఓ శ్రీ బండారు రవివర్ధన్ బర్రె ప్రభాకర్ గోపి బాబు కసరబోయిన సాయి మల్లేష్ నరేందర్ బుషపాక రవి గొంగటి నర్సింగరావు సుధాకర్ బర్రె స్వామి బాబి సాయి బర్రె కోటేష్ ప్రవీణ్ రాము నరసింహ యాదగిరి బాసాని అనిత ఎడ్ల రుక్మిణి దర్గాయి నికిత గొంగటి పరమేశ్వరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజం వలిగొండ మండల కమిటీ ఎంపిక

**వలిగొండ, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు అడివప్ప అధ్యక్షతన వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో వీరశైవ సమాజం సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి వివిధ మండలాల నుండి శ్రీ మెంట్ గుజ్జుల భద్రప్ప, భువనగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ ఆకుల కోటేశ్వర్, మోటకొండూరు మండల అధ్యక్షులు, శ్రీ సంగీతం నాగభూషణం గారు సంగీతం చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కార్యదర్శులు,లు హాజరైనారు వీరి సమక్షంలో వలిగొండ మండలము వీరశైవ సమాజం మండల కార్యవర్గం ఎంపిక జరిగినది .ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా శివశ్రీ టేకు అశోక్, అధ్యక్షులుగా శివశ్రీ పొట్టి పెల్లి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా శివ శ్రీ మూల ఆనందం ,శివశ్రీ పొట్టి పెల్లి వీరప్ప , శివశ్రీ పొట్టి పెల్లి బుచ్చప్ప, శివ శ్రీ టేకు ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి శివ శ్రీ టేకు సోమశేఖర్, సహాయ కార్యదర్శులుగా శివ శ్రీ మూల భాస్కర్ , శివశ్రీ నువ్వుల శేఖర్, శివశ్రీ పొట్టి పెల్లి ప్రశాంత్ గారు, శివ శ్రీ పొట్టి పెల్లి చంద్రబాబు గారు, మండల కోశాధికారిగా శ్రీ పల్లం శ్రీశైలం,మీడియా అండ్ లీగల్ శివ శ్రీ పొట్టి పెల్లి ప్రవీణ్ కుమార్ , కార్యనిర్వహణ కమిటీకి శ్రీ పొట్టి పెల్లి చంద్రప్ప , శివ శ్రీ మూల శివకుమార్, శివ శ్రీ హరి ప్రసాద్, శివశ్రీ నువ్వుల సందీప్ , శివశ్రీ ఉమ్మెత్తల మహేష్ ఎన్నికయ్యారు. అదేవిదంగా వలిగొండ మండలం



నుండి జిల్లా కమిటీకి పొట్టి పెల్లి ప్రశాంత్, పల్లం శ్రీశైలం, ఉమ్మెత్తల మహేష్, మూల రాజు, అక్క మహాదేవి మహిళా మండలి అధ్యక్షులుగా శ్రీమతి పొట్టి పెల్లి ధనమ్మ గారు, పొట్టి పెల్లి లలిత , పొట్టి పెల్లి సరిత , పొట్టి పెల్లి స్వప్న , ఉమ్మెత్తల స్రవంతి, టేకు వాణి , నువ్వుల శారద , పల్లం సునీత , ఎన్నికవ్వగా ఈ కార్యవర్గానికి జిల్లా కమిటీ ద్వారా సన్మాన కార్యక్రమం చేయడమైనది రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేయుడం జరిగినది. కార్యవర్గం సభ్యులందరూ వీరశైవ సమాజం అభివృద్ధి కోసం మండలానికి జిల్లాకి రాష్ట్రానికీ మా వంతు సహాయ సహకారాలు అందించి మేము జిల్లాలో గౌరవంగా మా మండలాన్ని నిలుపుతామని తెలియజేశారు.

# భీమనపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 12(వార్త వేదిక సూర్య):** మండలంలోని భీమనపల్లి గ్రామంలో భీమనపల్లి సంక్షేమ సంఘం ఆధ్వర్యం న స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గ్రామానికి చెందిన డాక్టర్ కొత్త శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో 250 మంది రోగులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఆదివారం నిర్వహించారు .షుగర్ బ్లడ్ టెస్టులతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందుల ను పంపిణీ చేశారు.

కొత్త పర్వత రెడ్డి ఆర్థిక సహాయంతో 200 మంది వృద్ధులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమనపల్లి సంక్షేమ సంగం అధ్యక్షుడు అని రెడ్డి జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వడ్డమోని వెంకటేశం, ఈరటి మల్లేశం, ప్రధాన కార్యదర్శి కర్నాటి పొందు, సభ్యులు సిలివేరు శేఖర్,యాట కైలాసం, బద్దం లక్ష్మారెడ్డి,గంగాదేవి రాజు, కం దాల సత్తిరెడ్డి,



కందాల సుధాకర్ రెడ్డి, విజయ ప్రకాష్ రెడ్డి,చిలువేరు నరసింహ,



మేకల కృష్ణ, బురుగు భాను, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**రామన్నపేట,జనవరి 12(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలోకి శనివారం కొంతమంది భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోకి చొరబడి ఫర్నిచర్‌ను మరియు అద్దాలను పగలగొట్టడం జరిగింది ఫ్లెక్సీలను చించి పార్టీ ఆఫీస్‌పై దాడి చేసి విధ్వంసం చేయడం జరిగింది.

కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలియజేస్తూ ఈరోజు ఈ యాదాద్రి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఆ కార్యక్రమంకు వెళుచుండగా





మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవును మరియు రామన్నపేట మండల నాయకులను రామన్న పేట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగింది. అరెస్ట్ అయిన వారు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకటేశం సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ నాయకులు ఆవుల నరేందర్ మోటే నరేష్ నల్ల సైదులు రేముడాల వెంకన్న కొండగడప చింటూ మెడబోయిన నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా మాజీ జడ్పీటీసీ పాశం సురేందేర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జావిద్

**సంస్థాన్ నారాయణపురం (వార్తావేదిక సూర్య న్యూస్):** మర్రిగూడ మండలం ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాత మర్రిగూడ మండల జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పాశం సురేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడు మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జావిద్ పాల్గొని పాశం సురేందర్ రెడ్డి కి గజ మాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులు అనుభవించి ప్రజలకు అభివృద్ధి చేసి ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగ వంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్ పిఎస్ఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మాతృ సేవా సమితి అధ్వర్యంలో బియ్యం అందజేత

**మోటకొండూరు(వార్తావేధికసూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలములోని చాడ గ్రామంలో అనారోగ్యంతో గంధమల్ల లక్ష్మి మరణించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాతృ సేవాసమితి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్,ఏలూరు అశోక్, యాట రామచందర్ ,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి , సొప్పరి సైదులు ,రావులపల్లి సతీష్ , కొత్తోజు రవి, మహుమద్ యూనిస్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్నం సాయిలు, దాసు, రాజు, అనిల్ మరియు దేవేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.







# భువనగిరిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అక్రమ అరెస్ట్

**రామన్నపేట :జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై శనివారం కాంగ్రెస్ నాయకులు దాడి చేయడానికి నిరసిస్తూ ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మహాధర్నకు పిలుపునిచ్చింది . ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ను భువనగిరి పోలీసులు భువనగిరి పట్టణ శివారులోని టీచర్స్ కాలనీ వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి.ఆర్ఎస్ పాలలో ఇలాంటి దౌర్జన్యాలు జరగలేదని అన్నారు.

# చైనా మాంజాను నిషేధించాలి

## పి వై ఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ

**భూదాన్ పోచంపల్లి జనవరి 12(వార్త వేదిక సూర్య):** ప్రజల ప్రాణాలు తీస్తున్న చైనా మాంజాను నిషేధించాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చైనా మంజా వాడకం దుష్ఫలితాలపై అవగాహన కల్పించాలని కోరారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా చాలామంది సంబరాల్లో ఉంటారని గాలిపటాలు తెగిపోతూ రోడ్లపై మాంజాలు అడ్డంగా పడిపోతున్నాయని దాంతో మెడకు బిగిసుకొని ప్రమాదాల బారినపడి పడుతు, పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా మాంజను నిషేధించి మాంజా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఖబర్దార్ కర్ర వెంకటయ్య

**గుండాల,జనవరి 12(వార్త వేదిక సూర్య):** మాజీ సర్పంచ్ ప్రస్తుత మండల అధ్యక్షునీ హొదాలో ఉండి.ఒక బాధ్యతగాల వ్యక్తిగా మాట్లాడాల్సిన కర్రె వెంకటయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు నువ్వు మాట్లాడే భాష పశువులను కాసేవారు కూడా మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ లంజా కొడకల్లారా అంటావా పది నిమిషాలు పోలీసులు



మిమ్మల్ని విడిచిపెడితే తొక్కుతావ బిడ్డ కర్రె వేంకటయ్య మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే నిన్ను ఎమ్ చేస్తారో గుర్తు పెట్టుకో ఒక రోడ్డు మీద చిల్లరగా తిరిగే వాడు కూడా నీ లాగా మాట్లాడాడు కాంగ్రెస్ లంజా కొడకల్లారా అని నువ్వు మాట్లాడిన మాటలకు మరి నిన్ను ఎంత మంది అనాలి ఎదుటి వ్యక్తులను విమర్శించేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి కాదు కూడదు అంటే దాని పరిణామం కర్ర వెంకటయ్య తప్పనిసరిగా చూడాల్సి ఉంటుంది.

# అబ్బాస్ పౌండేషన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన గుండాల మండల ఏస్ ఐ సైదులు

**గుండాల,జనవరి 12(వార్త వేదిక సూర్య):**
అబ్బాస్ పౌండేషన్ వాలిబాల్ టోర్నమెంట్ క్రీడలు ఆదివారం నుండి రెండు రోజుల పాటు సాగనున్నాయి. ఈ వాలిబాల్ క్రీడాపోటీలల్లో గుండాల మండలం మొత్తం 8 జట్ల క్రీడాకారులు హాజరయ్యారు. ఇంతటి ప్రముఖ్యత కలిగిన ఈ వాలిబాల్ క్రీడలకు సుద్దాల జడ్పీ ఎచ్ యెస్ స్కూల్ వేదిక అయింది. కాగా, ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా గుండాల ఏస్ ఐ సైదులు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ సైదులు మాట్లాడుతూ క్రీడాకారులు వాలిబాల్ మాక్షిమ్ లెజెండ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజూ మైదానానికి వెళ్లి వ్యాయామం చేయాలని అన్నారు. మానసిక ప్రశాంతతకు, శారీరక ఉల్లాసానికి ఆటలు ఔషదంగా పనిచేస్తాయని అన్నారు. క్రీడాకారులకు మా తరుపున అన్నివిధాలా ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్బాస్ పౌండేషన్ టీం చైర్మన్ మబ్బు మహేష్,ఉపాధ్యాయులు పిటి అమరెందర్,యుత్ యువ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










# మహిళల సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు

**నల్లగొండ టౌన్, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** మహిళలు అన్ని రంగాలలో ముందుకొస్తున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. ఆదివారం పద్మా నగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకోవడం మినహా వారికోసం చేసింది ఏమి లేదని అన్నారు. ప్రభుత్వాలు మహిళల హక్కులు హరిస్తున్నారని రోజురోజుకు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. పద్మానగర్లో జీవనోపాధి కోసం వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, బహుమతి దాత పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో ఐక్యత భావంతో ముందుకు వెళ్లడం సంతోషకరమని అన్నారు పద్మా నగర్ మహిళలు కోలాటాలు నేర్చుకున్నారని అదేవిధంగా బాలికలు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ముగ్గులు వేసిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు చీరలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందరికీ అందజేసారు.

ఈ కార్యక్రమంలో పద్మ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుట్ట బత్తుల అండాలు,ఉదయ్ కిరణ్, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి సభ్యులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

### - జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

**దేవరకొండ, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానందగారి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని హైందవ ధర్మం మీద మన దేశం మీద జరుగుతున్నటువంటి దాడులను ఎండగడుతూ దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంగిటి మల్లేష్ యాదవ్ ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లిగంటి గోపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తారయ్య , గంట శీను, వశ్య నాయక్, అంజి నాయక్, రమేష్ ,విజయ్, మల్లేష్, శివలాల్, సంతోష్, ఉదయ్, చందు, అజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రేవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,జనవరి 12, (వార్తా వేదిక సూర్య):**

దేవరకొండ మండల పరిధిలోని కొండభీమానపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మునుకుంట్ల వెంకట్ రెడ్డి సతీమణి రేవతి మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ మండల పరిధిలోని కొండభీమానపల్లి గ్రామంలో ఆదివారం వారి స్వగృహంలో రేవతి భౌతిక కాయాన్ని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి,రుక్మా రెడ్డి, ఓట్టిపల్లి వెంకటయ్య, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వాకిటి అంజమ్మ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**దేవరకొండ, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి అంజమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట నక్కనమోని శ్రీను యాదవ్,చాట జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేరడుగొమ్ము మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**దేవరకొండ, జనవరి 12, (వార్తా వేదిక సూర్య):** నేరడుగొమ్ము మండలం లోని పెద్దమునిగల్ గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నేరడుగొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య పాల్గొని కేక్ కట్ చేసాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అగ్రగామి గా ఉన్న ప్రియాంక



గాంధీ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఆదివారము నాడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగావాలీబాల్ టోర్నమెంట్ను పెద్ద మునిగల్ గ్రామంలో నేరేడుగుమ్మ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, ప్రారంభించినాడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, న్యూస్ టు డే యూ ట్యూబ్ ఛానెల్ హరీష్,సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మురళీ కృష్ణ,మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, పంబల పర్వతాలు,కనకటి కృష్ణ, ఎల్లయ్య,వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ గౌడ్, సిద్ధు,వీరేందర్, వాసుదేవ్, భాను,విజేయుడు,నాగరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకుందాం..

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ లోని స్వాతంత్ర్య సమర యోధుల భవన్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దర్శనం నరసింహ అధ్యక్షతన 'భావ ప్రకటన స్వేచ్ఛ - విద్వేషపు దాడులు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్. వేణుగోపాల్, వీక్షణం పత్రిక సంపాదకులు, హైదరాబాదులోని బుక్ ఫెయిర్లో తన బుక్ స్టాల్ లో 'తిరుపతి బాలాజీ ఒక బౌద్ధక్షేత్రమే' అనేపుస్తకాన్ని అమ్మడాన్ని ఆక్షేపిస్తూ ఒక వ్యక్తి దురుసుగా మాట్లాడుతూ దాడి చేయడం అప్రజాస్వామికమని ఇది దేశంలో పెచ్చరిల్లుతున్న అసహన పూరితమైన మతోన్మాద సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. అలాగే అయ్యప్ప స్వామి మాల ధరించిన విద్యార్థికి కాలు తగిలించాడని ఆరోపిస్తూ రాములు అనే హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడి చేత విద్యార్థికాళ్ళు మొక్కించడం మతోన్మాద సంస్కృతిని, మూక దాడుల సంస్కృతిని తెలియ జేస్తుందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి పౌరునికిభావ ప్రకటనా స్వేచ్ఛ ఉన్నదని, పౌరులు నిజాలు మాట్లాడితే, రచయితలు నిజాలను తెలియజేస్తూ రచనలు చేస్తే వారి బండారం బయట పడుతుందని, ప్రజా చైతన్యం



పెరుగుతుందని భయపడుతున్న మతోన్మాద సంస్థలు, దేశంలో సమాజం కోసం ప్రగతి శీల చైతన్యంతో పనిచేస్తున్న రచయితలు, మేధావులు, జర్నలిస్టుల పై మూక దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇది దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని,మన దేశాన్ని ఒక ఫాసిస్టు దేశంగా మారుస్తుందని, దీనిని ఆపాలంటే లౌకిక, ప్రజాస్వామిక విలువలను గౌరవించే, పాటించే పౌరులంతా స్పందించాలని, ఐక్యంగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిహెచ్ సుధాకర్ రెడ్డి–టీపీఎఫ్, పి.వెంకులు–డిటిఎఫ్, పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఎస్, గురువయ్య–హెచ్ఆర్ఎఫ్, కోమటిరెడ్డిఅనంతరెడ్డి–ఏఐకేఎంఎస్, ఏడు కొండలు– విద్యా పరిరక్షణ కమిటీ, ఇందూర్ సాగర్–పిడిఎస్యు,పందులు సైదులు–విద్యావంతుల వేదిక, అలెగ్జాండర్–శాంతి ధామం బిషప్స్ హౌస్, దాడిభాస్కర్ రెడ్డి–స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, అద్దంకిదశరథ–హెచ్ఆర్ఎఫ్, పర్వతాలు –బి సి పి, డి.రాములు–ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే అరెస్ట్

**మిర్యాలగూడ జనవరి 12 (వార్త వేదిక సూర్య):**
ఉమ్మడి నల్గొండ జిల్లా సహా హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టులు చేయడాన్ని, గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిచాడు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు
యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం పై దాడులను నిరసిస్తూ శాంతి యుత నిరసన కార్యక్రమం చేపట్టిన బి ఆర్ ఎస్ కార్యకర్తలతో పాటు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావును పోలీసులు అరెస్టు చేయడం జరిగింది,ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ
పోలీసు బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయాలని





చూడటం అప్రజాస్వామికంఅన్నారు.
అక్రమ అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుతాయి

### - సీఐ కె కొండల్ రెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** డివైఎఫ్ఐ, ఈతరం యూత్ నన్నూరి అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిప్పర్తి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా శాలిగౌరారం సిఐ కె కొండల్



రెడ్డి పాల్గొని క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు యువత మద్యం మత్తుకి బానిసలు అవుతునారని తద్వారా వివక్ష కోల్పోతున్నారు. అలాంటి తరుణంలో వారికున్న చెడు అలవాట్లు నుండి దూరం కావడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాంటి క్రీడల ప్రారంభోత్సవానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడాకారులు పోటీతత్వాన్ని పెంచుకోవాలని, గెలుపు ఓటమి సహజమని



ఆటల్లో ఏ విధంగా అయితే గెలుపు ఓటములు ఉంటాయో అదేవిధంగా, మనిషి జీవితంలో కూడా గెలుపు ఓటములు సహజమని అవి అర్థం చేసుకున్న వాళ్లు జీవితంలో రాణించగలుగుతారని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని నేడు మన దేశంలో అత్యధిక శాతం యువకులు ఉన్నారని వారు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

### క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

### తిప్పర్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ప్రదీప్

క్రీడలు అనేవి మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని బాడీలో ఉన్న వేస్ట్ మొత్తం చెమట రూపాన వెళ్ళిపోతుందని కొలెస్ట్రాల్ తగ్గించడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని నేడు ఎక్కువ మందిని వెంటాడుతున్న అతిపెద్ద ప్రమాదం గుండె సంబంధిత వ్యాధులని వాటి నుండి రక్షించడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు.

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. తిప్పర్తి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి క్రీడాకారులకు స్వాగతం పలుకుతూ అందరూ ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు.

డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు యువతకు అనేక హామీలు ఇచ్చారు వాటిని నెరవేర్చడం ప్రభుత్వం విఫలమవుతుందని ఒలంపిక్ క్రీడల్లో పథకాలు తెచ్చే విషయంలో దేశం చాలా వెనకంజలో ఉందని క్రికెట్ ఒక్కటే కాదు అన్ని క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని యువత డ్రగ్స్ మద్యం గంజాయికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైనటువంటి ఆటలు ఆడి వీటి ద్వారా స్నేహబంధం పెరుగుతుందని డివైఎఫ్ఐ చేసే కార్యక్రమాలు యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తుందని యువతని ఒక దాటమీద తీసుకొచ్చి వారిలో సమాజ శ్రేయస్ కోసం సమాజాభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ భీమ గాని గణేష్ డివైఎఫ్ఐ తిప్పర్తి మండల కార్యదర్శి పోకల శశిధర్ నిర్వహణ కమిటీ సభ్యులు జి ఏకలవ్య ఎస్ లింగస్వామి జే నాగరాజు ఎస్ రాజేష్ కోటేష్ నాగరాజు నవీను మైనం సైదులు గణేషు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వాలో సభ్యులుగా చేరండి మహిళల హక్కుల సాధనకై పోరాడండి..

### పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

**నల్లగొండ టౌన్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** జిల్లాలో విస్తృతంగా మహిళా సభత్వ నమోదు జరుగుతుందని మహిళల హక్కుల సాధనకై ఐద్వా లో సభ్యులుగా చేరాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో మహిళలకు ఐద్వా సభ్యత్వం అందజేసారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ.. అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళ్తున్నప్పటికి రెండవ పౌరురాలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు ప్రాయం నుండి పండు ముసలి వరకు మహిళలపై గోరమైన అఘాత్యాలకి పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వల పరిపాలన తీరు మారకుంటే మహిళల నిష్పత్తి పడిపోతుందని అన్నారు. ఇంకా దేశంలో అరాచకాలు పెరిగి పోతాయాన్నారు.మహిళలు ఐక్యమై పోరాటాలలోకి రావాలని కోరారు. జనవరి నుండి ఫిబ్రవరి చివరి వరకు ప్రతి గ్రామంలో సభత్వ నమోదు చేర్పించి కమిటీలు వేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ,జిల్లా కమిటీ సభ్యురాలు తంతేనపల్లి



సైదమ్మా, మాజీ ఎంపిటిసి సభ్యురాలు రూపాని వెంకటమ్మ, గ్రామ మహిళలు పాలడుగు సైదమ్మా, రేణుక, అంజమ్మ, చింత సుగుణమ్మ, పాలడుగు సుప్రియ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## యువత వివేకానంద మార్గంలో నడవాలి

**- బిజెపి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్**

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** యువత వివేకానందుడి మార్గంలో నడవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు ఆదివారం వివేకానంద ని జయంతి సందర్భంగా లింగోజిగూడ గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, యాదాద్రి భువనగిరి రమణ గోని శంకర్ మండల అధ్యక్షులు అశోక్ గుజ్జుల సురేందర్ రెడ్డి సాగ చంద్రశేఖర్ రెడ్డి కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్ లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక కట్ట కృష్ణ కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్ కడవేరు పాండు భాస్కర్ గౌడ్ వంశీ గౌడ్ కడారి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఇట్టి కార్యక్రమములో జిట్ట కృష్ణ యాదవ్, చికురి వెంకటేష్, గడ్డం రాజారత్నం, చింతల గణేష్, రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, కొయ్యడ లింగస్వామి అంతటి లింగస్వామి, నాని, ఉదయ్, జిట్ట జనార్ధన్, మొదలగువారు పాల్గొన్నారు?.



## వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం: వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** యువతకు ఆదర్శం వివేకానందుని జీవితమని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం భవనంలో యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగింది అన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి



మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గోలి శ్రీను, శివ భక్త మార్కండేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహం, ధర్మకర్త గుర్రం పాండురంగ, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు గోషిక బాలరాజు, బడుగు జయప్రకాష్, బాల నరసింహ, గోశిక రవీందర్ పాల్గొన్నారు.




## ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** ఐద్వా టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యానగర్ మహిళా మణులకు చందన స్కూల్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు మరియు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అవ్వారు రామేశ్వరి గారు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ప్రతిరోజూ చేసే పనిముట్లు కాకుండా ఇలాంటి ఆహ్లాదాన్ని పెంచి కార్యక్రమాలలో పాల్గొనాలని వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని, ప్రస్తుత పురుషాధిక్య సమాజంలో మహిళలకు గల సమాన హక్కు వినియోగించుకునే బాధ్యత మహిళలదే అని, ప్రభుత్వం చట్టసభలలో 33% మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న ప్రభుత్వ హామీ నీటి మీద రాతలు అయి




పోయాయి అని, మహిళలు ఎదుర్కొనే అనేక రకాల సమస్యలపై గొంతెత్తి ఎదిరించాలని మహిళలను ఉద్దేశించి చెప్పారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షురాలు శారద మరియు జిల్లా కమిటీ సభ్యులు దొడ్ల అందాలు, భక్తుల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సమాచార హక్కు కమిషనర్‌లను వెంటనే నియామకం చేయాలి: ఆర్టీఐ సతీష్

- సమాచార హక్కు చట్టాన్ని సమాధి చేస్తున్న పాలకులు
- సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- లక్షకు పైగా దరఖాస్తుల పెండింగ్.!..



**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జవాబుదారీ తనం, పారదర్శకత కోరుకునే పౌరులకు బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం తెలంగాణలో పత్తాలేకుండా పోయింది.చిన్నపాటి సమాచారానికి నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. 2005 సంవత్సరంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో వచ్చిన ఈ చట్టంపై గొప్పలు చెప్పే రాష్ట్ర పాలకులు అమలులో మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్ రెండేళ్లుగా ఏర్పాటు కాలేదంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కమిషన్ ఏర్పాటు, నియామకాలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు సరిగా పట్టించుకోకపోవడంతో కార్యాలయాలలో లక్షల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ఉద్దేశ్యం కూడా నెరవేరడం లేదు. కమిషనర్ల నియామకం కోసం రెండేళ్లలో రెండుసార్లు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు కమిషన్ ఏర్పాటు చేయ లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తాము అధికారంలోకి వస్తే సమాచార హక్కు చట్టాన్ని రాష్ట్రంలో పక్కా అమలు చేస్తామని అప్పట్లో ప్రకటించారు. ఆయన అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా సమాచార కమిషన్ నియామకం జరగలేదు. ప్రభుత్వం నోటిఫికేషన్‌లు వేయగానే కమిషనర్ పోస్టులకోసం వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించి నిర్దిష్ట సమయంలోగా ఖాళీగా ఉన్న సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి కానీ ఇంకా అమలుకాలేదు. కమిషనర్లను నియామకాలు చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏడాది క్రితమే ఆదేశించింది. కానీ, నియామకాల అంశం అతీగతి లేకుండానే ఉంది. నిజానికి, సమాచార కమిషనర్ల నియామకంపై గత ప్రభుత్వం 2023 జూన్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం 2023 డిసెంబరులో ప్రభుత్వం మారడం, తర్వాత మళ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియామక ప్రక్రియ ఆలస్యమైంది. అయితే, ఓ ప్రధాన కమిషనర్, ఆరుగుర కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం గత జూన్‌లో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసింది. చాలామంది దరఖాస్తు చేసుకోగా రాజకీయ జోక్యం లేకుండా నియామకాలు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులను ఆదేశించారు. ఆ దిశగా కసరత్తు చేసిన అధికారులు ఓ జాబితాను సిద్ధం చేసి ఇంటెలిజెన్స్ విచారణ కూడా చేపట్టారు. కానీ, నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే, సమాచార కమిషన్ నియామకాల అంశంపై సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నియామక ప్రక్రియను ప్రారంభించామని, త్వరలో పూర్తి చేస్తామని ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది. కావున వీలైనంత త్వరగా రాష్ట్రంలో సమాచార కమిషనర్లను పూర్తి స్థాయిలో నియామకాలు చేయాలని ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ ఒక ప్రకటనలో కోరారు.




## సంక్రాంతి ముగ్గుల పోటీలు..

**అఖిలభారత మహిళా సంఘం మరియు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ**

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ మహిళలు దేశంలో అన్ని రంగాలలో ముందున్నారని ప్రజా సమస్యల మీద కూడా ముందుండి పోరాడి సాధించిన చరిత్ర మహిళలకు ఉందని యువత దేశం కోసం ముందుండి పనిచేయాలని అన్నారు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు ఆకుల ధర్మయ్య తూర్పునూరి మల్లేశం ఎండి ఖయ్యూం మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ దొడ్ల అందాలు, చింతకింది శారద ఎండి కాసిం పాల్గొనడం జరిగింది.



## 19వ వార్డు భక్తుల శ్రీశైలం గౌడ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ భక్తుల శ్రీశైలం గౌడ్ తన ఐదు సంవత్సరాల వ్యవధిలో చేసిన అభివృద్ధి పనులను క్యాలెండర్లో ప్రచురించి



ఆదివారం ఆయన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత ఐదు సంవత్సరాలలో పనిచేస్తూ వార్డుల్లో అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గుజ్జుల సురేందర్ రెడ్డి, హనుమాన్ గోవింద్ కాసుల వెంకటేశం చింతల తిరుమల రెడ్డి కాసుల రవి అర్చన గణేష్ మునుకుంట్ల సత్యనారాయణ రాజాపేట అశోక్ గూడూరు వెంకటేశం గౌడ్ నారగోణి కృష్ణ వల్లందా శ్రీనివాసు పాశం రామరాజు కిరణ్ దాసు మహేషు బొబ్బిళ్ళ మధుదాల రాకేష్ గౌడ్ ఒరగంటి రాజేందర్ గౌడ్ యాట సంతోష్ జక్కర్తి శేఖర్ చిక్క నరహరి భక్తుల రమేష్. భక్తుల నికిత. తేజస్విని వికాస్ సారధి పాల్గొన్నారు.





# 'సంక్రాంతికి వస్తున్నాం' ఎక్స్ ట్రార్డినరీగా వచ్చింది - వెంకటేష్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేష నల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో విక్టరీ వెంకటేష్ లైవ్ లో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ పాడటం అందరినీ ఉర్రూతలూగించింది. వెంకటేష్ మాట్లాడుతూ..నేను హీరోలా కాకుండా ప్రొడ్యూసర్ లా ఆలోచిస్తాను. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ. ఇది వండర్ ఫుల్ జర్నీ. ఇది నా 76వ సినిమా. 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న వస్తోంది. అనిల్ వండర్ ఫుల్ స్క్రిప్ట్ తో వచ్చారు. తప్పకుండా మీ అందరికీ బాగా నచ్చుతుంది. సినిమా ఎక్స్ ట్రార్డినరీ గా వచ్చింది. నిర్మాతలు చాలా హ్యాపీగా వున్నారు. నా అభిమానులు ఇలాంటి సినిమాలని చాలా ఇష్టపడతారు. వాళ్ళ ప్రేమ ఎప్పుడూ చూపిస్తూనే వున్నారు. మళ్ళీ మేము సంక్రాంతికి మంచి సినిమాతో వస్తున్నాం. మీరంతా ఫ్యామిలీతో రావాలి. మామూలుగా వుండదు చాలా ఎంజాయ్ చేస్తారు.

అనిల్ ప్రతి సీన్ అద్భుతంగా తీశాడు. ఈ సినిమా కూడా పెద్ద హిట్ కావాలని కొరుకుంటున్నాను' అన్నారు.



# మొదటి షో నుంచి 'డాకు మహారాజ్'కి బ్రహ్మారథం

అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి వరుస ఘన విజయాల తరువాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. భారీ అంచనాలతో థియేటర్లలో అడుగుపెట్టిన ఈ చిత్రానికి మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. 'డాకు మహారాజ్' సినిమాకి వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం.. అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "తిరుమల ఘటన నేపథ్యంలో అనంతపురంలో తలపెట్టిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను రద్దు చేశాము. అందుకే ఈ వారంలో సక్సెస్ మీట్ ను అనంతపురంలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. అన్ని వర్గాల నుంచి, అన్ని ప్రాంతాల నుంచి సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. సినిమా పట్ల బాలకృష్ణ అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. సాధారణ ప్రేక్షకులు కూడా సినిమాని ఎంజాయ్ చేస్తున్నారు. పండగ సీజన్ కూడా కావడంతో ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుందనే నమ్మకం ఉంది" అన్నారు.



# మాస్ జాతరలో మాస్‌మహారాజా

సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్‌గా వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు సితార ఎంటర్టైన్మెంట్స్ సూర్యదేవర నాగ వంశీ. స్టార్ సినిమాలు స్మాల్ బడ్జెట్ సినిమాలు రెండిటినీ కూడా సూపర్ గా బ్యాలెన్స్ చేస్తూ నాగ వంశీ మంచి ప్లానింగ్‌తో వస్తున్నారు. ఒక సినిమా రిలీజ్ అయ్యింది అంటే నెక్స్ట్ వెంటనే మరో సినిమా రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సంక్రాంతికి ఆయన బ్యానర్ నుంచి డాకు మహారాజ్ సినిమా వస్తుంది. బాలకృష్ణ హీరోగా బాబీ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా మీద అంచనాలు ఎలా ఉన్నాయో అందరికీ తెలిసిందే. ఈ సినిమా తర్వాత మార్చి ఎండింగ్ లో విజయ్ దేవరకొండ సినిమాతో వస్తున్నాడు. ఐతే ప్రస్తుతం సితార బ్యానర్ లో మాస్ మహారాజ్ రవితేజ హీరోగా మాస్ జాతర సినిమా వస్తుంది. ఈ సినిమాను భాను భోగవరపు డైరెక్ట్ చేస్తున్నారు. ధమాకా కాంబో హీరోయిన్ శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా గురించి నాగ వంశీ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. మాస్ మహారాజ్ రవితేజ ఈమధ్య వరుస సినిమాలైతే చేస్తున్నారు కానీ అందుకు తగిన రిజల్ట్ మాత్రం అందుకోవట్లేదు. ధమాకా తర్వాత వాల్తేరు వీరయ్య అది కూడా చిరంజీవి కాంబోలో హిట్ అనిపించుకుంది. సోలో హిట్ కోసం అటు రవితేజ ఇటు మాస్ రాజా ఫ్యాన్స్ ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు.



# 'ది రైజ్ ఆఫ్ అశోక' ఫస్ట్ లుక్

లఅభినయ చతుర సతీష్ నీనాసం నటించిన 'ది రైజ్ ఆఫ్ అశోక' ప్రాజెక్ట్ మీదున్న అంచనాలు అందరికీ తెలిసిందే. కన్నడ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానున్న ఈ మూవీని వృద్ధి క్రియేషన్, సతీష్ పిక్చర్స్ హౌస్ బ్యానర్‌ల మీద వర్ధన్ నరహరి, జైష్ణవి, సతీష్ నీనాసం నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వినోద్ దొండలే దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ 80 శాతం పూర్తయింది. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్‌ను చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే ఆ పాట, బీజీఎం, హీరోని చూపించిన విధానం, ఆ రక్తపాతం చూస్తుంటే నెవ్వర్ బిఫోర్ అనే ఎక్స్ పీరియెన్స్‌ను ఇవ్వబోతోన్నట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. టాకీ సీక్వెన్స్‌లు, పాటల్ని త్వరితగతిన షూట్ చేసేందుకు టీం రెడీ అవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌లో సతీష్ నీనాసం బోల్డ్ అండ్ ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. కత్తులు పట్టుకుని ఊచకోత కోస్తున్న హీరో లుక్ సినిమా మీద అంచనాలు పెంచేస్తోంది. ఫిబ్రవరి 15న షూటింగ్‌ని పునఃప్రారంభించడానికి షెడ్యూల్ ఫిక్స్ చేశారు.

# వామికా జాక్‌పాట్

2025 ప్రముఖ బాలీవుడ్ కథానాయిక వామిక గబ్బికి ప్రత్యేక సంవత్సరం కానుంది. ఈ ఏడాదిలో రెండు భారీ ప్రాజెక్టుల్లో నటిస్తోంది వామిక. వీటిలో ఒకటి అక్షయ్ కుమార్ తో భూత్ బంగ్లా. మరొకటి రణవీర్ సింగ్ సరసన సూపర్ హీరో సినిమాలో నటించే వీలుందని కథనాలొస్తున్నాయి. బాలీవుడ్ లో ఒక్కో సినిమాతో తనదైన ముద్ర వేస్తూ వామిక గబ్బి అగ్ర హీరోయిన్ రేసులోకి చేరుకుంది. ఇటీవల చాలామంది సీనియర్ నటీమణులకు దక్కాల్సిన ఛాన్సుల్ని ఈ కుర్రబ్యూటీ తన ఖాతాలో వేసుకుంటోంది.

అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా' షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. ప్రస్తుతం జైపూర్‌లో భూత్ బంగ్లా షూటింగ్‌లో ఖిలాడీ అక్షయ్ పాల్గొంటున్నారు. ఇప్పుడు వామికా గబ్బి అతడితో సెట్స్‌లో చేరింది. తాజాగా వామికా గబ్బి ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ అవుతోంది. 'దిల్ కా దర్వాజా ఖోల్ దో నా డార్లింగ్' చిత్రంలో సిద్ధాంత్ చతుర్వేది, జయా బచ్చన్‌లతో కలిసి వామిక నటిస్తోంది. ఆదిత్య రాయ్ కపూర్ - సమంతా రూత్ ప్రభు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'రక్త్ బ్రహ్మాండ్' వెబ్ సిరీస్‌లో కూడా భాగం కానుంది. నాని సరసన ఓ తమిళ చిత్రంలో నటించనుందని టాక్ ఉంది. అయితే వీటన్నిటిలో సూపర్ హీరో మూవీలో ఆఫర్ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రతిభావంతుడైన దర్శకుడు బాసిల్ జోసెఫ్ తెరకెక్కించనున్న సూపర్ హీరో సినిమాలో రణ్‌వీర్ సింగ్ సరసన కథానాయిక పాత్రకు వామికా పోటీపడుతోందని బలంగా టాక్ వినిపిస్తోంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**